# వేమన జయంతి

[కసిరెడ్డి వేంకటసుబ్బారెడ్డిగారు]

ఆవశ్యాచరణీయమైన వేమనజయంతియొక్క తిథి నిర్ణయమున సాధక బాధకముల గురించి యీవఱకే కావలసినంత కథ నడిచినది. గాని కుల పతు లెంతవఱకు మనస్కరించి యేమి పరిష్కరించిరో తెలియదు.

జనవరి 19 వ తేదీ వర్తమాన రాజకీయ శిక పురుషుడైన క్రీస్తు పుట్టుకకు తరువాత అనతిదూర మున నుండుటతప్ప, అట్టి లోకోత్తర రసవత్తర దివ్యబోధనుఁడైన వేమన మహాత్ముని చరిత్రముతో అక్షరాలా సంబంధములేని జనవరి 19 వ తేది జన పదములలో అశేష జనసముదాయములో "నేను తిగనట్లో" యని చెప్పక చెప్పుచుండుట సంతాప కరమైన సత్యము. నాడు ఏపాలములలోనో చేతి లోని యొకానొక కబళము ఆ యన్నుతాత్ముని పేరిటఁ గన్నులకద్దుకొని నైవేద్య మారగించితిమా-కృతకృత్యులమే. అందుకు తలలోని జ్ఞాపకశక్తి చాలదు. అపుణ్యరేఖ పాణితలమున సద్యఃప్రసన్నము గావలయు.

గుణకరిష్ఠమైన తిథి నిర్ణయమునకు వలయు సామగ్రిలో గొంగీంద్రుని సమాధిస్థానమైన కటారు పల్లెలోని పీఠస్థుల కైకేయగు ఒక సరకు సేయుందగి నదిగా పెద్ద లాలోచించియుండిరిగదా! ఆపీఠస్థులు సంచారము వచ్చినప్పుడు వారితోడి ప్రసంగము నందు వేమననుగురించిన విశేషములలో ప్రస్తుతాం శమునకు సంబంధించినంతవఱకు తేలినదిది. "ప్రేటేటు కటారుపల్లెలో వేమన తిరుణాల జరుగును. అది క్రొత్తసంవత్సరము మొదటిఆదివారము" ఈ మొదటి ఆదివారము కడ సోమవారమువంటిది గాఁబోలు. మా ప్రాంతమున కార్తీకమాసము కడ సోమవార మున విశేషమైన శైవారాధనము జరుగును. ఈయుపా ఖ్యానము కులపతుల కెంతవఱకు రుచించునో? కాయకంటము తోడిమ మొండామొనయ్య యని కేవల తిథినిర్ణయమునకు ఇంతకాలము—గ్రంథము మాత్రము రుచికరము గాలేదు.

# * అవైదిక మతాలు

[పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు]

మన యీ భారతవర్షంలో అనాదినుండి నేటిదాకా ఎన్నెన్నో మతాలు పుట్టుతున్నవి. గిట్టు తున్నవి. కొన్నిమతాలు కాలప్రవాహానికి ఎదురీది నిలిచి వేళ్లుపాతుకొని పోయినాయి. కాని ఇల్లా వేళ్ళుపాతుకోపోయిన మతాలు నిజంగా పరికించి చూస్తే ఆట్టేలేవు. అందులోనూ ఈకాలానికి మతా లని చెప్పుకోదగ్గవి, ఇంతవఱకూ ఎన్నెన్ని గాలివా నలు సుడిదెబ్బలగా తగులుతున్నా, కొమ్మలుగ్రా

* విద్యారణ్యమాధవాచార్యస్వాములవారు సంస్కృతంలో సర్వదర్శనసారసంగ్రహం.—అన్న పేరుతో అనాదినుండీ వస్తూవున్న మతాలన్నిటియొక్క స్వభావస్వరూపాలను, సిద్ధాంతరాద్ధాంతాలను వ్రాసియున్నారు. మొత్తంమీద ఈస్వామి 15 మతములయొక్క సంగ్రహసిద్ధాంతముల నిందు ఇమిడ్చి నాడు. వాటిలో కొన్ని బొత్తిగా వేదప్రామాణ్యాన్ని ఒప్పుకోకపోవడంచేత వాటికి అవైదికమతాలనీ నాస్తికమతాలనీ పేరుపడ్డది. చార్వాకబౌద్ధ, జైన (ఆర్హత) మతముల కీపేరు తర్వాత రూఢమై

విజేగిపోయినా, ఇతరమతాలవారి గొడ్డళ్ల దెబ్బలు నిరంతరంగా తగులుతున్నా, ఒకప్పుడు కాస్త నొచ్చినట్టూ పతనోన్ముఖంగావున్నట్టూ కనిపించినా, ఇంతవఱకు ఆర్యావర్తంలో మతాలక్రిందకు మొత్తానికి లెక్కకువచ్చినవి రెండుమూడింటికంటే ఎక్కువ లేవన్నమాట స్పష్టంగా ఒప్పుకోవలసి వస్తుంది. అవైనా వేదప్రామాణ్యాన్ని ఒప్పుకోని తదనుసారంగా తమ మతాలలో కొన్ని కొన్ని మార్పులూ తూర్పులూ చేసికోబట్టిన్నీ, పరమతాలను తీవ్రంగా నిరసించినా వాటిలో వున్న సుగుణాలను (అహింసా వ్రతాదులను) తమవాటిలోనికి ఎక్కించి ప్రదర్శించుకోవడాన్ని బట్టిన్నీ, జనసంఘాన్ని తమవంకకు తిప్పుకోని, వేళ్లుతన్నుకోని నిలువబడగలిగాయి అని అనక తప్పదు. ప్రస్తుతం ఇట్లా నిలిచినమతాలే మనద్వైతాద్వైతవిశిష్టాద్వైతాలు. అందులోనూ కూడా అద్వైతం మహాచాతుర్యంగా స్వసామర్థ్యాన్ని వెల్లడిచేసికోని ఎక్కువ నిలకడ సంపాదించుకొన్నది. ప్రస్తుతం మనకుండే మతాలలో వైదికమతాలని, అంటే వేదప్రామాణ్యం ఒప్పుకొన్న మతాలని చెప్పుకోదగినవే. కాఁబట్టి తక్కినవన్నీ అవైదిక మతాలని[చార్వాకొలభ్యాదికి] అంగీకరిస్తూ వాటిలో కూడా, పరస్పరమూ మిథ్యామతములుగా [అనగా నాస్తికమతములుగా] పేర్కొబడ్డ కొన్ని అవైదిక మతములనుగుఱించి,ఇక్కడ కొంచెం చర్చ చేస్తాను.

ఇట్లాంటిచర్చలు చేయడానికి కాస్త ఉన్నంత మట్టుకు దేవసేనసూరి అనే పండితుడు వ్రాసివున్న పుస్తకం దర్శనసారము నేది చాల ముఖ్యసాధనంగా వున్నది. జైనబౌద్ధాదుల దర్శనములను (మతములను) బోధించుగ్రంథాలు—వారు వ్రాసినవే అనేకంవున్నా, అన్నింటిలోను చిన్నదిన్నీ, ముక్తసరిగా సిద్ధాంతాలను వెల్లడించేదిన్నీ కాబట్టే దీన్ని తీసుకొన్నాను.

### ౧. దేవసేనసూరి—అతనికాలము.

ఈ దేవసేనసూరి విక్రమశకం తొమ్మిదో శతాబ్దిచివఱ ఉన్నట్లు చరిత్రజ్ఞులు అంటారు. భావసంగ్రహ మని ఇంకో గ్రంథం కూడా ఈయన చేసిందే వుందనిన్నీ, ఆరాధనాసారాది గ్రంథాలకి కూడా వీరే కర్తలనిన్నీ కొందరంటారు. మరికొంద అంటారూ—ఆ దేవసేనసూరి వేరన్న ఈ దేవసేనసూరి వేఱన్న. మొత్తంమీద ఆయనే ఈయన అయినా, కాకపోయినా, విక్రమశకం తొమ్మిదో శతాబ్ది చివఱ ఈయన వున్నాడన్నది సర్వసమ్మతమైనవిషయం. ఏసంగతి ఎట్లావున్నా—

(1) శ్లో॥ పణమియ వీరజిణిందం
సురసేణణమంసియం విమలణాణం
వోచ్ఛం దంసణసారం
జహ కహియం పువ్వసూరీహిం—

అని మొట్టమొదటనున్నా—

పోయింది. నిజానికి చార్వాకమతాన్ని ఒక్కదాన్నే నాస్తికమతం అనవలసివున్నా ఏకారణంవల్లనో తక్కిన ఈ మతాలను కూడా ఆయన నాస్తికాభాసాలు అన్నాడు. దీనికేమి? బౌద్ధజైనమతాలవారు కూడా వీరికీ అదేపేరు పెట్టారుకే. ఇట్లా బౌద్ధజైనమతాలవారు ఇతరులచే నిరసింపబడుతూకూడా, తమలో మఱల చీలిక కలిగించుకోని నిందించుకోని గ్రంథాలు వ్రాసికొన్నారు. వాటిలో సారాంశాన్నె ఈ పేరుతో ఇక్కడ కొంచెంగా ప్రస్తావిస్తున్నాను. [పం. అ. శా]

(1) ప్రణమ్య వీరజినేంద్రం సురసేననమస్కృతం విమలజ్ఞానం
వక్ష్యే దర్శనసారం యథాకథితం పూర్వసూరిభిః.

(2) శ్లో॥ పువ్వాయరియకయాహిం
గాహాయిం సంచిఊణ ఏయత్థ
సిరిదేవసేణ గుణిణా
ధారాయే సంవసంతేణ.

(3) శ్లో॥ రయిఓ దంసణసారో
హారో భవ్వాణ ణవసయే ణవయే
సిరిపాసణాహగేహే
సువిసుద్ధే మాహసుద్ధదసమీయే—

అని చిట్ట చివఱమన్నా చెప్పిన శ్లోకాలను బట్టి ఈయన ఈ గ్రంథాన్ని విక్రమశకం తొమ్మిది వందల తొంభై ప్రాంతాల రచించినట్టున్నా, తానీ గ్రంథాన్ని పూర్వపండితులు ఆయా మతస్వరూపాలని ఎల్లాచెప్పారో అల్లా వ్రాసినట్టున్నా, ఈయన ధారానగరంలో వసించేవాడనిన్నీ, పైనిచెప్పిన సంవత్సరప్రాంతాలలో శ్రీపార్శ్వనాథస్వామి దేవాలయములో నుండి ఈగ్రంథాన్ని ముగించినాడనిన్నీ తెలుస్తుంది.

ఇంతేకాకుండా—

శ్లో. భరహే తిత్థయరాణాం
పణమియదేవిందణాగగరుడాణాం
సమయేసు హొంతి కేయీ
మిచ్ఛత్తపవట్టగా జీవాః.

అనికూడా ఆయన చెప్పినాడు. [అనగా ప్రాచీనకాలంనుండీ సత్యనిరతికిన్నీ సత్యమతమునకున్నూ పేర్పడ్డభరతఖండంలో కూడా తీర్థంకరుల—దేవేంద్ర నాగేంద్ర విహగేంద్రులచే—నమస్కరింపబడే తీర్థంకరుల—యొక్క—కాలంలోనో, ఆయా కాలాల్లో మిథ్యామతములను (అనగా నాస్తికమతములను) ప్రవర్తింపజేసినట్టి జీవులు కొందఱుండినవనియును, అట్టివారు ప్రవర్తింపచేసిన మతములను గుఱించియే తాను పూర్వులవలన విన్నకొన్ని విషయాలను వివరింతు ననియు భావము.

మొత్తంమీద ఈదేవసేనసూరిచెప్పినమతాలు పది వున్నవి. అవి ఇవి:—

(1) బౌద్ధమతము.
(2) శ్వేతాంబరమతము.
(3) బ్రాహ్మణమతము.
(4) వైనయికమతము.
(5) మంఖలిపూరణిమతము.
(6) ద్రావిడసంఘమతము.
(7) యాపనీయసంఘమతము.
(8) కాష్ఠాసంఘమతము.
(9) మాథురసంఘమతము.
(10) భిల్లకమతము.

ఈ పదిమతాలల్లో మొదటి అయిదుమతాలు ఏకాంత సంశయ, విపరీత, వినయజ, అజ్ఞాన—మతములను మిథ్యాత్వవాదులలో చేర్చబడ్డవి. మిగత వాటిమాట ఏమీ ఇందులో చెప్పలేదు. కాని ఎన్మిదోదైన కాష్ఠాసంఘమతాచార్యు డైన కుమారసేనుణ్ణి "సమయమిచ్ఛత్తో"—అని సమయమిథ్యాత్వ విశేషణముచే నలంకరించాడు. కాబట్టి తక్కిన నాలుగుమతాలు కూడా ఇందులోనే చేరుతవని యీయన అభిప్రాయమైనట్లు తేలుతున్నది. ఇది నిజమే అయితే శ్వేతాంబరసంప్రదాయం వార్ని కూడా ఇందులోనే చేర్చాలని వస్తుంది. గోమటసారాన్ని వ్రాసిన నేమిచంద్రుడు నీతిసార గ్రంథ

---

(2) పూర్వాచార్యకృతాః గాథాః సంచయిత్వా ఏకత్ర;
శ్రీదేవసేనగణినా ధారాయాం సంవసతా

(3) రచితోదర్శనసారో హారో భవ్యానాం నవశతే నవతౌ
శ్రీపార్శ్వనాథగేహే సువిశుద్ధే మాఘశుద్ధదశమ్యాం.

—సంస్కృతచ్ఛాయ.

కర్తా యుద్ధసూరుడా శ్వేతాంబరసంప్రదాయం వారు జైనాభాసు లని చెప్పేవున్నారుకదా. వారి మాట లివి:—

శ్లో. గోపుచ్ఛక శ్వేతవాసో ద్రావిడో యాపనీయకః
నిష్పిచ్ఛకశ్చేతి పంచ జైనాభాసాః ప్రకీర్తితాః.

[గోపుచ్ఛకమతము, శ్వేతాంబరమతము, ద్రావిడమతము, యాపనీయకమతము, నిష్పిచ్ఛక మతము— అని ఈ ఐదుమతములున్నూ జైనాభాసము లని చెప్పంబడినవి అని అర్థము. అంటే ఇవి పైకి జైనమతంలో చేరినవిగానే కనబడ్డా జైనమతసిద్ధాంతాలకూ వీటికీ ఏమీ సారూప్యం లేనే లే దని తాత్పర్యం]

అయితే "విరుద్ధానేకకోటిస్పర్శిజ్ఞానం సంశయం" అనే లక్షణాన్ని అనుసరించి విచారిస్తే శ్వేతాంబరమతంవారికిఇల్లాంటిసిద్ధాంతాలు[అంటే, సాంశయికత్వం సాధింపగల సిద్ధాంతాలు] ఏమీ వున్నట్లు లేదు. శ్వేతాంబరమతానికి చవితతల్లి ప్రేమమాపించేదిగంబరసంప్రదాయంవారు, సవస్త్రమోక్షము, స్త్రీలకుమోక్షం అంగీకరించడం— ఇత్యాదులు కొన్ని విపరీతాలు శ్వేతాంబరులకున్నట్లు చెప్పుదురు. కాని ఇవి సంశయమిథ్యాత్వాలలో చేరుతవని సాధించడం కష్టం. ఇల్లాంటివి కేవలం వక్క శ్వేతాంబరులలోనే కాకుండా యాపనీయ మతం వారిలోనున్నూ ఉన్నవి. ఇకను ఈ విషయాన్ని ఇల్లా వుంచి ఈయన నిరూపించినట్టి మతాలల్లో ఒక్కొక్క మతాన్ని గురించీ దేవసేనసూరి కారికలతో సహా క్రిందవివరిస్తాము.

## ౨. ఋషభదేవునిమతము.

శ్లో. ఉసహాజిణపుత్తపత్తో మిచ్ఛత్తకలంకిదో
మహామోహో, సవ్వేసిం భట్టాణం ధురి
గణిఓ పువ్వసూరీహిం. ౧.

శ్లో. తేణ య కియం విచిత్తం దంసణరూవం
పవుత్తిసంకలియం, తస్సా ఇయరాణం
పుణ పసరేయ తం హాణివడ్ఢియం ౨.

అనగా మిథ్యామత (నాస్తిక) ప్రవర్తకుల కందరికిన్నీ మూలపురుషు డగ్రగామి— ఋషభదేవుడి మనుమడు. ఈయన మహామోహి. నాస్తికుడూ— అని అంతటా కళంకం పొందినవాడు. భట్టాచార్యులందరికీ అగ్రేసరు డని పూర్వపుపెద్దలు ఇతన్ని అన్నారు అనిన్నీ, ఈయనచేత విచిత్రమైన దర్శనమొక్కటి[అనగా వింతబుట్టించేమతం ఒకటి] బయలుదేర తీయబడ్డదనిన్నీ, ఇది మంచి యుక్తి యుక్తంగా వున్నందువల్ల తర్వాతివారి మతాల్లో ఈయనమతమే ఏదో ఒక రూపంగా కొంచెంగానో గొప్పగానో కలుస్తూ తొలగుతూ వస్తున్నదని తాత్పర్యం. అంటే మొట్టమొదటి నాస్తికమతకర్త మరీచియని, అతని మతంలోని విషయాలనే తర్వాతి నాస్తికులు కొంచెమో గొప్పో తమ మతాల్లో అవలంబించా రనీ తాత్పర్యం.

అయితే మన వైదికమతాలవారు మరీచిని పరమాస్తికుడుగా పేర్కొన్నారు. ఒక్క పేర్కొనడమే కాకుండా, ఆయన తాతగారైన ఋషభదేవుడు విష్ణువుయొక్క అవతారాలలో ఒక్కడుగా పేర్కొబడ్డారు.‡ ఇక ఈయన మనుమడైన

౧. ఋషభజినపుత్రపుత్రో మిథ్యాత్వకలంకితో మహామోహిః,
సర్వేషాం భట్టానాం ధురిగణితః పూర్వసూరిభిః.

౨. తేన చ కృతం విచిత్రం దర్శనరూపం సయుక్తిసంకలితం
తస్మా దితరాణాం పున స్సమయే త ద్ధానివృద్ధిగతమ్.

‡ చూడుము—భాగవతం.భగవంతుని ఏకవింశత్యవతారాలలోఋషభుడొక్కడుగావర్ణింపబడ్డాడు.

[౬—౨] 3

మరీచికూడా కేవల విష్ణుభక్తాగ్రేసరు డనీ, పరమాస్తికు డనీ చెప్పబడ్డాడు* ఇంతే కాకుండా ఈ ఋషిప్రోక్తమై ప్రస్తుతము లభిస్తూవున్న మరీచి సంహిత వైష్ణవాగమ శాస్త్రములలో మిక్కిలి ముఖ్యంగా ఇప్పటికీ గ్రహింపబడుచున్నది. పోనీండి. వేదవ్యాసాచార్యుడి మాట అశ్రద్ధ చేసుకొందామా అంటే జైనులయొక్క ఆదిపురాణంలో కూడా ఈ కథ వుంది.

శ్లో. మరీచి శ్చ గురో ర్నప్తా పరివ్రాడ్భూయ మాస్థితః
మిథ్యాత్వవృద్ధి మకరో దపసిద్ధాంతభాషితైః
తదుపజ్ఞ మభూ ద్యోగశాస్త్రం తంత్రం చ కాపిలం
యేనాయం మోహితో లోకః సమ్యగ్జ్ఞాన పరాఙ్ముఖః.

[అంటే భగవానుడైన ఋషభదేవుడి మనమడు మరీచికూడా సన్న్యాసిత్వాన్ని అవలంబించి, లోకుల కుమార్గాలు, లేక అపసిద్ధాంతాలూ ఉపన్యసించి బోధించి, నాస్తికత్వాన్ని వృద్ధి చేశాడు. యోగశాస్త్రమున్నూ కపిలసాంఖ్యశాస్త్రమున్నూ తదుపజ్ఞములే. వాటిద్వారానే సమస్త లోకమున్నూ సమ్యగ్జ్ఞానపరాఙ్ముఖముగాను మోహితము నై పోయినది]

ఇందులో గల తదుపజ్ఞం అనేమాటకు ఆయన రచించినదే యోగకాపిలమతములు అనే అర్థం చేసికొంటే కొంచెం విరుద్ధం కనిపిస్తాంది. ఏమంటే సాంఖ్యమతానికాచార్యుడు కపిలుడున్నూ, యోగమతాని కాచార్యుడు పతంజలిన్నీ అయి వున్నారు. కాబట్టి "నాటినుండిన్నీ కాపిలయోగమతాల సిద్ధాంతాలకు ఆ మరీచి చేసిన నాస్తికశాస్త్రం ఆధారమైంది".—అని అర్థం చేసికోవలెను. ఎట్లాచేసినా జైనులగ్రంథాల ననుసరించి మరీచి నాస్తికులకు మేలుబంతి యని తేలుతుంది. మన వైదికమతాలవారి ననుసరించి మరీచి పరమాస్తికు డనటానికి సందేహం వుంటుందా? ఏదిందులో నిజమూ?

పైసంగతిని ఆలోచించేకొద్దీ ఇంకో వింత సంగతి పొడకడుతుంది. చారిత్రికులు సాంఖ్యశాస్త్రప్రవర్తకుడైన కపిలాచార్యుడు గానీ, యోగశాస్త్రప్రవర్తకుడైన పతంజలి కానీ, దాదాపు రెండున్నరవేల యేండ్లక్రిందటివారు అని నిరూపిస్తారు. మన భాగవతంప్రకారము ఋషభదేవుడు—రెండు వేలయేండ్లు కాదుగదా మతిఅంతకు నూరువేల రెండువేలేండ్లకంటే ఇంకా ప్రాచీనుడు ఋషభదేవు డని తేలుతుంది అట్టి ఋషభుడికి ఈయన ఎట్లా మనుమడైనాడా?—అని చిత్తగించవాలి వస్తుందికదా! ఇది ఆలోచించదగ్గది కాదా?—యోజించి చూడండి. ఇక ఈ విషయం ఇల్లా వుంచి తర్వాత చూద్దాం.

### 3 ఋషభదేవునితర్వాతినాస్తికమతాలు.

శ్లో. ఏకాంతం సంశయియం విపరీతం వినయజం
మహామోహం, అజ్ఞానం మిథ్యాత్వం
నిర్దిష్టం సర్వదర్శిభిః. †

[అనగా అగతానాగతాది సమస్తమును దర్శించు శక్తిగల ప్రాచీనమహర్షులచేత ఋషభదేవుని మనమడి (అనగా మరీచి) మతము తర్వాత అమతాన్ని అనుసరిస్తూ లోకమందు చాలా నాస్తికమతాలు ప్రవర్తిల్లిన వనిన్నీ, అందులో ఏకాంతము, సాంశయికమతము విపరీతమతము వినయజము అజ్ఞానము అనే అయిదున్నూ ముఖ్యములే యనిన్నీ, (అనగా అసలు మరీచి ఏర్పాటుచేసిన నాస్తిక

* కపిలుడుకూడా విష్ణువు అవతారాలలోనే ఇంకొక్కడుగా చెప్పబడ్డాడు. చూడు భాగవతం.

† ఛాయా:—ఏకాంతం సాంశయికం విపరీతం వినయజం మహామోహం, అజ్ఞానం మిథ్యాత్వం నిర్దిష్టం సర్వదర్శిభిః.

మతం రామరాను ఈ రైదుభేగాలతో లోకంలో పొదుకొన్నదనీ) చెప్పంబడుచున్నదని తాత్పర్యం]

ఈ శ్లోకంలో చెప్పంబడినట్టి అయిదు మిథ్యామతములన్నూ గోమటుసారంలోని జీవ కాండలో సోదాహరణంగా పేర్కొబడ్డవి:—

* "ఏయంతం వివరీయం విణయం
సంసయిద మణ్ణాణం
ఏయంత బుద్ధదరసీ విపరీతో
బంభ తాబసో విణమో
ఇందో వి య సంసయిదో
మక్కడిగో చేవ అణ్ణాణీ"

[వీటికి అర్థం. ఇది:—ఏకాంతము విపరీతము వినయము సాంశయికము అజ్ఞానము అని ఏ మిథ్యామతములనీ, అందులో ఏకాంతమునకు బుద్ధదర్శియును, విపరీతమునకు బ్రాహ్మణమతమును, వినయమునకు తాపసమతమును సాంశయికమునకు ఇంద్రుడును, అజ్ఞానమునకు మస్కరి (లేకవంఖలిపుత్రుడు) ఉదాహరణాలనీ భావము.

ఇందులో అంటే గోమటుసారంలోని ఈకారికల్లో బొద్ధుని ఏకాంతవాదిగాను (ఇది మన వారికికూడా ఇష్టమే) బ్రహ్మ (లేక బ్రాహ్మణ) మతానుయాయిని విపరీతమతినిగాను, ఇంద్రుణ్ణి సాంశయికుణ్ణిగాను, మంఖలి, లేకమస్కరి అను వారిని (ఈయనవిర్వగో సరిగా చెప్పటకు వీలు లేకుంది) అజ్ఞానిని గాను నిరూపించారు.

తక్కిన వుదాహరణాలసంగతి ఎట్లావున్నా సాంశయికుడుగా (పరలోకం వున్నదా, లేదా? ఆత్మ వున్నదా లేదా?—అనే సందేహాలు గల మిథ్యామతునిగా) పేర్కొన్న ఇంద్రుణ్ణిగురించి, వివాదం ఏర్పడివున్నది. కొందరు దేవరాజయిన ఆయింద్రుడే ఇతడని అంటారు. ఇంక కొందరు శ్వేతాంబరసంప్రదాయానికి చెందిన ఆచార్యుల్లో ఇంద్రుడనే పేరుగలవాడు ఇంకోడు ఉన్నాడనీ అంటారు. మాధవాచార్యుడు వ్రాసిన సర్వదర్శన సంగ్రహంలో కూడా నాస్తికమతాచార్యులలో అగ్రేసరుడనదగు చార్వాకుని మతాన్ని నిరూపించే సందర్భంలో ఇల్లాంటిదే—అంటే సందేహాన్ని కలిగించేది—ఒకశ్లోకం వున్నది.

శ్లో. అగ్నిహోత్రం త్రయో వేదా స్త్రిదండం
భస్మ గుంఠనం,ప్రజ్ఞాపౌరుషహీనానాం జీవో
జల్పతి జీవికా.

[అంటే—ప్రజ్ఞ గాని పురుషకారం కాని లేని యాసమర్థులకు బదుకుతెరువుగా జీవుడు—అనగా దేవగురువగు బృహస్పతి—అగ్నిహోత్రాదులను అవలంబించి యుండదగునని చెప్పాడని తాత్పర్యం]

ఈపైశ్లోకాన్ని బట్టి దేవతల కాచార్యుడైన బృహస్పతి నాస్తికమతప్రవర్తకుడని కొందఱును, కాదు బృహస్పతి—అనే పేరుగల మఱొక ఇటీవలి ఆచార్యుడు ఎవడో ఒకడు నాస్తికమతాన్ని బోధించియుండునని, అతని పేరే ఇదికాని, మఱొకటి కాదనీ కొందరూ అంటూ వాదాలు చేస్తూనే వున్నారు.

ప్రస్తుతం మనకు గోమటుసారంలో పంచ మిథ్యామతప్రవర్తలుగా చెప్పిన వారిలోగల ఇంద్రుడివిషయంకూడా, బృహస్పతివిషయంలోవలెనే వివాదగ్రస్తంగా వుండటం చెప్పడానికే ఈసంగతిని ఇక్కడ కదిలించానే కాని మఱొందుకు కాదు. కనుక ఈసంగతి వదలివేస్తాం.

మఱియును పైని చెప్పిన సాంశయిక, విపరీత, వైనయిక, అజ్ఞాన, ఏకాంతికమతాలు తత్త్వార్థరాజ వార్తికము—అనే జైనగ్రంథంలో కూడా నిరూపింపబడ్డవి. అందులో అయిదువిధాలయిన మిథ్యాత్వములను (నాస్తికత్వములను) నిరూపించునప్పుడు—విపరీతమతమునుగుఱించి—"సగ్రంథో నిర్గ్రంథో వా కేవలీ కబళాహారీ స్త్రీ సిద్ధ్యతీత్యేవమాది

* ఏకాంతం వినయం సాంశయిక మజ్ఞానం ఏకాంతీ బుద్ధదర్శీ విపరీతో బ్రాహ్మణో తాపసో వినయః, ఇంద్రోపిచ సాంశయికో మస్కరిచైవ అజ్ఞానీ.

ర్విపర్యయః'—అనియును, సంశయమతమును నిరూపించునప్పుడు "సమ్యగ్దర్శనజ్ఞానచారిత్రాణి మోక్షమార్గః కిం స్యా ద్వా న వేతి మతిర్ద్వైతం సంశయః" అని సంశయమతలక్షణమును, చెప్పంబడినవి. భావసంగ్రహంలోకూడా—

శ్లో. వేణయయి మిచ్ఛదిట్ఠీ హావఇ పుడం తావసో హు అణ్ణాణీ, ణిగ్గుణజణంపి విణయో పఉజ్జమాణో హు గయవివేఓ. ౭౭

శ్లో. విణయాదో ఇహ మోక్ఖం కిజ్జయి పుణు తేణ గద్దహాయీణం, అముణియ గుణాగుణేణ య విణయం మిచ్ఛత్తనడిఏణ. ౭౮

ఈకారికలలో మైమతస్వరూపాలు చెప్పంబడినాయి. వీటితాత్పర్యం ఇది—వైనయిక మిథ్యాత్వమతంవారు వినయం ప్రదర్శించినమాత్రాన్నే మోక్షం వుందంటారు. దాన్లో గల గుణావగుణాలతో వారికి ఏమీ నిమిత్తం లేదు. ఆప్రాణి ఈప్రాణి అనే భేదం పెట్టుకోకుండా అన్ని ప్రాణులయెడా వినయం (నమస్కారాదికం) ప్రదర్శించడమే ఆమతంలో గల ముఖ్యధర్మము—అని. అయితే ఇది వివేకరహితులగు వారి మత మనుకోవచ్చునని కొందఱు అంటారు.

ఈసంగతినికూడా ఇచ్చట ప్రసక్తానుప్రసక్తంగా ఉదాహరించాము. కాని ప్రస్తుతము ఇచ్చట దీనితో అంతగా ప్రసక్తిఅసలు కారికలకు లేదు.

# వేమన ప్రస్తుతి

[18-1-29 అరవిల్లి వేమనసభనాడు ప్రథమమున సహజకవి నల్లమిల్లి బసివిరెడ్డికవిగారిచే చెప్పబడినవి]

సీ. ఏనాటినుంటి యెఱలేని రచన శ్రీ
నాటికిన్మరువని పాటమయ్యె
నెన్నటినీచర్య నిన్న మొన్నటిరీతిఁ
గన్నదోయికి పొడకట్టుచుండె
నెప్పుడో దిక్కులనల్ గప్పిననీఖ్యాతి
కప్పులేకిప్పుడుం గ్రాలుచుండె
నేకాలమందు నే లెసఁగిన నీబోధ
లీకాలముననుఁ దేకత్తెమిగుల

గీ. భళిర! యెంతనివినుతింతు భవ్యమహిమ
జ్ఞానసోపాన నిర్మాణ మాననీయ!
పంటవంశాబ్ధి హిమధామ పాపనాశ!
రాగనిర్జిత వేమనయోగిచంద్ర!

సీ. నహినహిపులనని యనువగురచనల
నంచితంబుగఁ బ్రకటించినావు
యింద్రియోద్రేకంబు లెనలేనికసితో
వంచితత్వంబు సాధించినావు
వేదాంతగూఢంబు విశదించినగులకు
వేటుగొల్లముజేసి చాటినావు
కఠినవైరాగ్యంబు కరదర్పణమురీతి
గాంచువారలకు జూపించినావు

తే. గీ. భళిర! నీయశశ్చంద్రికల్ ప్రబలమగుచు
ఘోరయజ్ఞాన తమములం గూలఁద్రోసి
జగతి విలసిల్లుచున్నవి శాశ్వతముగ
రాగనిర్జిత వేమనయోగిచంద్ర!

ఆ. వె. ఆటవెలఁదియన్న యంత నేకవులకు
జారతికి మేలు సంతసంబు
గల్గనటులనీవు జ్ఞానాటవెలదులు
విందుసేయుయోగి డెందములకు.